సామాన్యుడి ఆయుధం

# తెలంగాణ ప్రభ

శనివారం, జూలై 27, 2024

డిజిటల్



- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్
- లేనిపక్షంలో 50వేల మంది రైతులతో వచ్చి పంపులను స్టార్ట్ చేస్తాం
- రాజకీయాల కోసం ప్రజలు, రైతులను ఇబ్బందులు పెట్టొద్దు
- కేసీఆర్‌ను బద్నాం చేయాలనే కాళేశ్వరం ప్రాజెక్ట్ పంపులను ఆన్ చేయడం లేదు
- కాళేశ్వరం ప్రాజెక్టు తెలంగాణకు కల్పతరువు

## ఆగస్ట్ 2 లోపు కాళేశ్వరం పంపింగ్

# స్టార్ట్ చేయాలి

తెలంగాణ ప్రభ, జయశంకర్ భూపాలపల్లి : ఆగస్ట్ 2వ తేదీలోపు కాళేశ్వరం పంపింగ్ స్టార్ట్ చేయకపోతే 50 వేల మంది రైతులతో వచ్చి తామే పంపులను స్టార్ట్ చేస్తామని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు. శుక్రవారం వారు బీఆర్ఎస్ ప్రతినిధులు కన్నెపల్లి పంప్ హౌస్‌ను పరిశీలించారు. అనంతరం కేటీఆర్ మాట్లాడుతూ... రాజకీయాల కోసం ప్రజలు, రైతులను ఇబ్బందులు పెట్టవద్దని కోరారు. కేవలం రాజకీయ కక్షతో, కేసీఆర్‌ను బద్నాం చేయాలనే కాళేశ్వరం ప్రాజెక్ట్ పంపులను ఆన్ చేయడం లేదని ఆరోపించారు. కాళేశ్వరం ప్రాజెక్టు తెలంగాణకు కల్పతరువు అన్నారు. కానీ ప్రస్తుతం పంటల సాగుకు నీరు ఇచ్చే పరిస్థితి లేదన్నారు. గతంలో నీటి సమస్య లేక పోయినప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం మాత్రం అసత్య ప్రచారం చేస్తోందని ధ్వజమెత్తారు. కాళేశ్వరం పరిధిలోని జలాశయాల్లో నీరు నింపాలని సూచించారు. అసెంబ్లీ సమావేశాలలోపు పంప్ హౌస్‌ను ప్రారంభించాలని అల్టిమేటం జారీ చేశారు. ఆగస్ట్ 2 లోపు జలాశయాల్లో నీటిని నింపాలన్నారు. గోదావరిలో నీరు ఉన్నప్పటికీ ప్రభుత్వానికి నీరిచ్చే మనసు లేదన్నారు. కాళేశ్వరం జలాల కోసం అసెంబ్లీలో ప్రభుత్వాన్ని నిలదీస్తామన్నారు. పంప్ హౌస్ ఆన్ చేసేందుకు ఎలాంటి ఇబ్బందులు లేవని ఇంజినీర్లు చెప్పారన్నారు.



సామాన్యుడి ఆయుధం
తెలంగాణ ప్రభ

WANTED

సమాజంపై అవగాహన, బాధ్యత కలిగి నిజాన్ని నిర్భయంగా రాయగలిగి, మంచికోసం పని చేయ గలననే నమ్మకం ఉన్న ప్రతి ఒక్క రిపోర్టర్‌కి 'తెలంగాణ ప్రభ డిజిటల్ పత్రిక' ఆహ్వానం పలుకుతుంది. అనుభవం ఉన్న వారికి ప్రాధాన్యం.. కొత్త వారికి అవకాశం కల్పిస్తున్నది.

ఆసక్తి కలిగిన వారు సంప్రదించండి
సెల్: 99854 44342



# భారీ వృక్షాన్ని ట్రాన్స్ లోకేషన్ చేయాలి

**వర్షాలకు కూలిన చెట్టు**

**చెట్టుకు ప్రాణం పోసేందుకు**

**దాతలు సహకరించాలి : ప్రకృతి ప్రకాష్**

**తెలంగాణ ప్రభ, (జగిత్యాల) :** జగిత్యాల జిల్లాలో నేల కూలిన భారీ వృక్షాన్ని మళ్లీ అడవిలోకి ట్రాన్స్ లోకేషన్ చేసేందుకు దాతల కోసం , ప్రకృతి ప్రకాష్ ఎదురుచూస్తున్నారు. రాష్ట్రంలో కురుస్తున్న వర్షాలతో జగిత్యాల జిల్లా రాజారం రోడ్డు పక్కన భారీ మర్రి వృక్షం నేల కూలింది. ఎన్నో నేల రాలిన వృక్షాలను ఒక చోట నుండి మరొక చోటికి తరలించి జీవం పోసిన అనుభవం ఉన్న రాజన్న సిరిసిల్లకు చెందిన ప్రకృతి ప్రకాష్‌కు జగిత్యాల జిల్లాలో భారీ వృక్షం నేల కూలింది అనే సమాచారం వెళ్లడంతో ఆ చెట్టును మల్లి రక్షించేందుకు సిద్ధమయ్యాడు. ఈ సందర్భంగా ప్రకాష్ మాట్లాడుతూ గతంలో రాజన్న సిరిసిల్ల జిల్లాలో నేలరాలిన వందేళ్ల భారీ వృక్షాన్ని మూడు నెలల పాటు నీళ్లు పోసి చెట్టుకు ప్రాణం తెప్పించి మళ్లీ అడవుల్లో భారీ క్రేన్ల ద్వారా చెట్టును నాటించి జీవం పోసినట్లు తెలిపారు. అదే పద్ధతిలో జగిత్యాల జిల్లాలో నేలకూలిన ఈ వృక్షాన్ని సారంగాపూర్ అడవుల్లో పెట్టేందుకు సిద్ధమవుతున్నట్లు వివరించారు.

ఈ వృక్షాన్ని ఒకచోట నుండి మరో చోటుకు తీసుకు వెళ్లేందుకు, మొదటగా ఈ వృక్షాన్ని కట్టర్ల ద్వారా ట్రిమ్ చేయాలన్నారు. రెండు 40 టన్నుల క్రేన్లు, జేసీబీ, ఓపెన్ టాప్ వెహికల్, ఆరుగురు పనివారు అవసరం ఉంటుందన్నారు. వీటన్నింటికీ సుమారు. రూ.60 వేల నుండి రూ.65 వేల వరకు ఖర్చవుతుందన్నారు. ప్రకృతి ప్రేమికులు , జిల్లా కలెక్టర్, అధికారులు , జిల్లా కాలేజ్ విద్యార్థులు కరెస్పాండెంట్స్ ఆర్థిక సాయం అందిస్తే, ఈ భారీ వృక్షం మళ్లీ జీవం పోసుకుంటుందన్నారు. మన పిల్లల బావితరాలకు ఇలాంటి చెట్లు , జీవ వాయువును పంచుతూ ఆరోగ్యంగా జీవించేటట్లు ఎంతో సహకరిస్తాయని ప్రకాష్ వివరించారు. ఎవరైనా సహాయం అందించాలనుకుంటే ఫోన్ పే 8985101214 లేదా నేరుగా ఇవ్వొచ్చని కోరారు.

# శివమార్కండేయ కోటి నవదుర్గ దేవాలయంలో ఆషాడ బోనాలు



**తెలంగాణ ప్రభ (కోరుట్ల) :** జగిత్యాల జిల్లా కోరుట్ల పట్టణంలో శ్రీ శివ మార్కండేయ కోటి నవదుర్గ దేవాలయంలో అంగరంగ వైభవంగా ఆషాడ మాసం బోనాలు ఘనంగా నిర్వహించారు. మహిళలు భక్తి శ్రద్ధలతో డప్పు చప్పులతో అమ్మవారి ఆలయం చుట్టూ ప్రదక్షిణ చేసి అమ్మవారికి నైవేద్యం సమర్పించారు. పండగ ఏదైనా దాని విశిష్టతను, ధర్మం, సంస్కృతి సాంప్రదాయాల విశిష్టతను కళ్ళకు కొట్టోచ్చినట్లు నేటి ఆషాడ మాసం కార్యక్రమంలో మనం నిర్వహించుకుని ఆషాడ మాసంలో అమ్మవారికి బోనాలు సమర్పించడం ఆనవాయితీ. ఈ సందర్భంగా మహిళలు తమ పిల్లలు పట్టణ ప్రజలు ప్రతి ఒక్కరు ఆరోగ్యపరంగా కుటుంబ పరంగా అష్ట ఐశ్వర్యాలతో తులతూగాలని అమ్మవారిని కోరుకుంటూ,అందర్నీ చల్లంగా చూడాలని, వర్షాలు సమృద్ధిగా కురిసి పంటలు బాగా పండాలని అమ్మవారిని కోరుకున్నారు.



**బోనమెత్తిన జువ్వాడి**

కాగా, శివమార్కండేయ దేవాలయంలో పద్మశాలిల ఆహ్వానం మేరకు వెళ్లి అమ్మవారికి కోరుట్ల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి జువ్వాడి నర్సింగరావు బోనమ్మెత్తారు. అనంతరం పద్మశాలి సంఘం సభ్యులు కలిసి ఆయనను శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల టౌన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు మచ్చ కవిత, కౌన్సిలర్లు ఎంబెరి నాగభూషణం, అడేపు కమల మధు, జిందం లక్ష్మీ నారాయణ, కార్యదర్శి మేకల నరసయ్య, సహాయ కార్యదర్శి ఎంభేరి సత్యనారాయణ, నాయకులు పాల్గొన్నారు.



# మహిళా ఆర్థికాభివృద్ధే లక్ష్యం

**మున్సిపల్ కమిషనర్ బి తిరుపతి**

**మెప్మా అడ్మినిస్ట్రేటర్ ఆఫీసర్ శ్రీనివాస్**



**తెలంగాణ ప్రభ (కోరుట్ల) :** కోరుట్ల మున్సిపల్ సమావేశ మందిరం యందు మెప్మా రిసోర్స్ పర్సన్స్ మరియు మహిళా సంఘ సభ్యులతో మహిళా శక్తి కార్యక్రమంపై అవగాహన కార్యక్రమము ఏర్పాటు చేయడం జరిగినది. ఈ సందర్భముగా వక్తలు మాట్లాడుతూ ప్రభుత్వం చేపట్టిన మహిళా శక్తి పథకం ద్వారా మహిళల ఆర్థికాభివృద్ధికి చేయూత అందిస్తామని అన్నారు. మహిళా క్యాంటీన్‌లతో పాటు స్త్రీనిధి లింకేజ్, బ్యాంకు లింకేజ్ ల ద్వారా నిధులు సమకూర్చి మహిళలు ఆర్థికంగా ఎదిగేందుకు రుణ సదుపాయం కల్పిస్తామన్నారు. రాబోయే సం,,లో 2.89 కోట్ల రుణ సదుపాయము కోరుట్ల మున్సిపాలిటీకి కల్పించాలని, ఇట్టివి వ్యాపారాభివృద్ధి కోసం వినియోగించుకోవాలని, మహిళలను కోటీశ్వరులుగా తయారు చేయాలని, సంఘాలలో లేని మహిళలను సంఘాలలో చేర్పించాలని, వడ్డీ లేని రుణాలపై అవగాహన కల్పించాలని, ప్రతి మహిళా సంఘ సభ్యురాలికి 2 లక్షల భీమా సౌకర్యం (స్త్రీనిధి), ప్రతి మహిళా సంఘ సభ్యురాలికి ప్రమాదవశాత్తు భీమా 10 లక్షలు, వ్యాపారమునకు సంబంధించి నైపుణ్యాలను, మార్కెటింగ్, బ్రాండింగ్ డెవలప్ చేయుట, అమ్మ ఆదర్శ స్కూల్ లలో వి.ఓ ప్రెసిడెంట్ ద్వారా స్కూల్ బిల్డింగ్ రిపేర్లు చేయించడం, మౌళిక సదుపాయాలకు సంబంధించిన పనులు చేయించడం, స్కూల్ యూనిఫామ్స్ మరియు అంగన్వాడి పిల్లల యూనిఫామ్స్ ,ఇతర ప్రైవేట్ కంపెనీల ఉద్యోగుల యూనిఫామ్స్ మరియు ప్రభుత్వ ఉద్యోగుల యూనిఫామ్స్ ను స్వయం సహాయక సంఘ మహిళల ద్వారా కుట్టించడం, డ్వాక్రా బజార్లు ద్వారా మహిళా సంఘాల ఉత్పత్తులకు మార్కెటింగ్ సౌకర్యం కల్పించడం, మీసేవా సెంటర్లు (బ్యాంకింగ్ జనరల్ లావాదేవీలు, ఎస్‌హెచ్‌జీ ల ఆర్థిక లావాదేవీలు), జిల్లాకు ఒక క్యాంటీన్ (ప్రభుత్వ ఆసుపత్రి ) మహిళలచే నిర్వహించేలా చేయడం, ఫుడ్ సెక్టార్/ నాన్ ఫాం సెక్టార్ లో మహిళలను మహిళా శక్తి పరిధిలోకి తీసుకు రావాలని, సర్వీస్ సెక్టార్ లలో బ్యాంకు మిత్ర, పశుమిత్ర, కృషి మిత్ర లను గుర్తించి, శిక్షణ ఇచ్చి సంబంధిత రంగాలను నిర్వహించేలా చేయడం వంటివి చేపట్టాలని తెలిపారు. కార్యక్రమములో మున్సిపల్ కమిషనర్ బి తిరుపతి, మెప్మా ఏఓ శ్రీనివాస్ గౌడ్, డీఎంసీ సునీత, టీఎంసీ శ్రీరామగౌడ్, సీఓ మెప్మా, రిసోర్స్ పర్సన్స్, ఏఎల్ఎఫ్ అండ్ టీఎల్ఎఫ్ అధ్యక్షులు పాల్గొన్నారు.





## ఇసుక తరలిస్తే కఠిన చర్యలు

**ఎస్సై డి.సుధాకర్**

**తెలంగాణ ప్రభ (తంగళ్ళపల్లి) :** తంగళ్ళపల్లి మండలంలోని అంకుషాపూర్ గ్రామ శివారులో గల ఒర్రె నుండి వివిధ గ్రామాలకు అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్నారు అని సమాచారం రావడంతో తంగళ్ళపల్లి ఎస్సై డి.సుధాకర్ సిబ్బంది కిష్టయ్య, శ్రీనివాస్, సంపత్ తో కలిసి వెళ్లి ఇసుకను రవాణా చేస్తున్న ట్రాక్టర్ సీజ్ చేసినట్లు ఎస్సై డి.సుధాకర్ తెలిపారు. ప్రభుత్వం నుండి ఎలాంటి అనుమతి లేకుండా ఇసుకను అక్రమంగా రవాణా చేస్తున్న ట్రాక్టర్ డ్రైవర్ మరియు ఓనర్ అయిన అంకుషాపూర్ గ్రామానికి చెందిన గౌరవేణి.రాజు పై కేసు నమోదు చేసి వాహనాన్ని సీజ్ చేసి రిమాండ్ కు తరలించినట్లు ఎస్సై తెలిపారు.అక్రమంగా ఇసుకను రవాణా చేస్తే కఠిన చర్యలు తప్పవని, నిందితులు ఎంతటి వారైనా ఉపేక్షించబోమని ఎస్సై సుధాకర్ తెలిపారు. అక్రమ ఇసుక రవాణా సమాచారం సేకరించిన కానిస్టేబుల్ లను ఎస్సై అభినందించారు. మండలంలో ఎవరైనా అక్రమంగా ఇసుకను రవాణా చేస్తే డయల్ 100 ద్వారా సమాచారం ఇవ్వాలని ఆయన కోరారు.

# మాట తప్పని సీఎం రేవంత్ రెడ్డి

**కాంగ్రెస్ పార్టీ నాయకుడు జువ్వాడి**

**చక్కెర ఫ్యాక్టరీ ప్రారంభంపై హర్షం**

**తెలంగాణ ప్రభ (కోరుట్ల) :** రాష్ట్రంలో గత టిఆర్ఎస్ ప్రభుత్వం మూసివేసిన నిజాం చెక్కర కర్మాగారాలను కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక తెరిపిస్తామని ఇచ్చిన హామీకి రాష్ట ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కట్టుబడి ఉండడం ఎంతో సంతోషించదగ్గ విషయమని రాష్ట కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు అన్నారు. కోరుట్ల నియోజకవర్గం మల్లాపూర్ మండలం ముత్యంపేట గ్రామంలో గతంలో టిఆర్ఎస్ ప్రభుత్వం మూసివేసిన నిజాం చక్కెర కర్మాగారం ముందు వందలాది మంది రైతులు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలతో కలిసి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. అనంతరం పత్రికా విలేకరులతో మాట్లాడుతు గతంలో రాష్ట రైతాంగ భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వ రంగంలో చక్కెర ఫ్యాక్టరీలను ఆనాటి కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు చేసిందని, కాలక్రమంలో రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన తెలుగు దేశం పార్టీ ప్రైవేటు యాజమాన్యానికి వాటాలు విక్రయించి ప్రైవేట్ రంగంలో నడిపిందని, ఆ సమయంలో టిఆర్ఎస్ పార్టీ అధినేత మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ స్థానిక మాజీ ఎంపీ కల్వకుంట్ల కవితలు టిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే రాష్ట్రంలోని నిజాం చక్కెర కర్మాగారాలను ప్రభుత్వం స్వాధీనం చేసుకొని పూర్తిగా ప్రభుత్వ రంగంలోనే నడిపిస్తామని రైతులకు తద్వారా ఉద్యోగులకు అరచేతిలో వైకుంఠం చూపించారని, కానీ పది సంవత్సరాలు రాష్ట్రంలో అధికారంలో ఉన్న బీఆర్ఎస్ పార్టీ చక్కెర ఫ్యాక్టరీలను తెరిపించలేక పోయిందని ఆయన అన్నారు. శాసనసభ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో అధికారంలోకి వస్తే మూసివేసిన చక్కెర ఫ్యాక్టరీని తక్షణమే తెరిపిస్తామని హామీ ఇచ్చిందని ఆయన అన్నారు.

మాట తప్పకుండా మడమతిప్పని రాష్ట ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిన్న శాసనసభలో ప్రవేశపెట్టిన బడ్జెట్లో ఈ ఫ్యాక్టరీల పునరుద్ధరణ కోసం నిధులు కేటాయిస్తున్నట్లు ప్రకటించారని, రైతులు నిరుద్యోగులు ఎంతో ఆనందంగా ఉన్నారని మాట తప్పని రేవంత్ రెడ్డిని అభినందిస్తున్నామని ఆయన పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు అల్లూరి మహేందర్ రెడ్డి, మెట్పల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జెట్టి లింగం, కోరుట్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొంతం రాజం, నియోజకవర్గ యువజన కాంగ్రెస్ నాయకుడు ఏలేటి మహిపాల్ రెడ్డి, మాజీ సర్పంచులు పూదరి నర్సాగౌడ్, కడకుంట్ల సాయి, నల్ల బాపురెడ్డి, సిరిపురం సత్తయ్య, కొత్తపెల్లి రాజేందర్, చింతామణి చిన్నారెడ్డి, వందలాదిమంది కాంగ్రెస్ కార్యకర్తలు, రైతులు పాల్గొన్నారు.





## కార్గిల్ అమర వీరులకు ఘన నివాళి

**కోరుట్లలో కాగడాలతో ర్యాలీ**

**తెలంగాణ ప్రభ (కోరుట్ల) :** జగిత్యాల జిల్లా కోరుట్ల పట్టణ భారతీయ జనతా పార్టీ యువమోర్చా ఆధ్వర్యంలో నంది చౌక్ దేవాలయం నుండి కార్గిల్ చౌక్ వరకు 100 మంది యువకులతో కార్గిల్ వీరులను స్మరిస్తూ, కాగడాలతో ర్యాలీగా బయలుదేరి కార్గిల్ చౌక్ వద్ద అమరులైన కార్గిల్ వీరజవాన్లకు నివాళులర్పిస్తూ భారతీయ జనతా పార్టీ యువ మోర్చా ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ, భారతీయ జనతా యువమోర్చా నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# గులాబీయే గులాబీని ముద్దాడితే తట్టుకోడం ఎలా తమన్నా?

బాంబే భామ అయినా తమన్నా తెలుగు, తమిళ సినిమాలలోనే ఎక్కువ గుర్తింపు తెచ్చుకుంది. ఇక్కడ సినిమా అవకాశాలు తగ్గడంతో స్పెషల్ సాంగ్స్ కి ఆమె గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఇప్పుడు అవే స్పెషల్ సాంగ్స్ అవకాశాలు ఆమెకు బాలీవుడ్ లో కూడా వస్తున్నాయి. అందులో భాగంగానే స్త్రీ 2 అనే సినిమాలో ఆమె ఒక స్పెషల్ సాంగ్ చేసింది. దాన్ని తాజాగా రిలీజ్ చేశారు. ఆ సాంగ్ బాలీవుడ్ శ్రోతలను విపరీతంగా ఆకట్టు కుంటుంది. ఇక ఈ స్పెషల్ సాంగ్ లో ఆమె ధరించిన కాస్ట్యూమ్ తో ఉన్న పలు ఫొటోలను ఆమె సోషల్ మీడియాలో షేర్ చేసింది. అవి ఇప్పుడు విపరీతంగా వైరల్ అవుతున్నాయి. ఆసక్తికరమైన విషయం ఏమిటంటే ఆమె ధరించిన చీర కాస్ట్ ఎంత అని కూడా కొందరు లేడీ ఫ్యాన్స్ సెర్చ్ చేస్తున్నారు. సోషల్ మీడియాలో ఉన్న సమాచారం మేరకు ఆమె ధరించిన చీర టొరాని ఇండియా అనే బ్రాండ్ నుంచి వచ్చింది. దాని ధర 79,500. ఇక ఆమె ధరించిన కార్సెట్ బ్లౌజ్ ధర 46,500 మొత్తంగా ఆమె ఆ సాంగ్ కోసం ధరించిన ఔట్ ఫిట్ ఖరీదు లక్ష 26,000. ఇక ఆమె గులాబీని ముద్దాడుతూ కొన్ని ఫోటోలు అలాగే తెరచాటున తొంగిచూస్తూ కొన్ని ఫోటోలకు ఫోజులిచ్చింది. దీంతో ఆమె అభిమానులు రకరకాల కామెంట్లు చేస్తూ రెచ్చి పోతున్నారు. కొందరైతే గులాబీయే గులాబీని ముద్దాడితే తట్టుకోవడం ఎలా అంటూ ప్రశ్నిస్తున్నారు.

